


# కుషన్ కవర్

## ఈ టుటోరియల్ లో మీరు కుషన్ కవర్ ని కుట్టటం ఎలాగో నేర్చుకుంటారు



మీరు పై లాగా ఎంతో సులభంగా మీ రూంకి కొత్తరూపాన్ని ఇవ్వొచ్చు.

12" X 12" కుషన్ కి సరిపోయే ఒక కవర్ కుట్టేందుకు మీకు – 13 X 30 ఇంచ్ గుడ్డముక్క, బీడెడ్ పిన్స్, దారాలు, ఒక మార్కర్ ఇంకా ఒక స్కేల్ కావాలి.

ఈ పాఠం కోసం మనం అందమైన పువ్వుల గుడ్డ ముక్కని తీసుకోవాలి. పొడవు తక్కువగా ఉన్న గుడ్డ అంచుని రెండు మడతలు వేసుకోవాలి. ఇదిగో ఇలా చేసి పిన్ పెట్టాలి.

ముందు మనం ఈ అంచుల్ని కుట్టాలి. స్ట్రయిట్ స్టిచెస్ కోసం స్టిచ్ పాటర్న్ సెలక్టర్ని ఏ కి, స్టిచ్ లెంగ్త్ ని 2.5 కి, త్రెడ్ టెన్షన్ ని 3.5 కి సెట్ చేసుకోవాలి.

మడిచిన అంచుల వెంట జాగ్రత్తగా కుట్టాలి, మీరు

ఇంకోవైపు అంచుని కూడా కుట్టాలి. తరువాత, సరైన వైపుని ఎదురెదురుగా పెట్టి గుడ్డని సగానికి మడుచుకోవాలి. ఇక్కడ చూపిస్తున్నట్టుగా మధ్య మడత నుండి ఆరు అంగుళాలు మార్క్ చేసుకోవాలి.



స్ట్రయిట్ లైన్ తో మార్క్ చేసిన పాయింట్స్ ని కలుపుకోవాలి. ఇదే విధంగా మరోవైపు కూడా చేయాలి.

మార్క్ చేసిన లైన్స్ వెంట రెండు వైపులా మడుచుకోవాలి... ఈవిధంగా. ఇక్కడ ఒక చిన్న ఓవర్ లాప్ ఉంటుంది, అంటే అది కుషన్ పూర్తిగా పట్టి ఉంచటానికి అన్నమాట.

ఓవర్ ల్యాప్ అయిన గుడ్డకి ఒకచోట పిన్ పెట్టాలి. ఇప్పుడు మనం ఈ రెండు ఓపెన్ ఎడ్జెస్ వెంట కుట్టుకుని... మిగిలిన దారాన్ని, మిగిలిన గుడ్డని ట్రిమ్ చేసుకోవటంతో పూర్తి చేస్తాం.







మీరిప్పుడు కుట్టిన దాన్ని తీసుకుని మళ్ళీ మీ మెషిన్ తో దాన్ని ట్రిమ్ చేసుకోవాలి. జిగ్ జాగ్ స్టిచ్ కోసం స్టిచ్ సెలక్టర్ని సికి తిప్పుకోవాలి, స్టిచ్ లెంగ్త్ ని 1.5 కి సెట్ చేసుకోవాలి.

రెండు అంచుల వెంటా కుట్టి, అంచులని ట్రిమ్ చేసుకోవాలి. దీనివల్ల అంచులు బలంగా ఉంటాయి, ఫినిషింగ్ బావుంటుంది.

ఇప్పుడు పిన్స్ ని తీసివేసి, కుషన్ కవర్ లోపలి భాగం బయటికి వచ్చేలా తిప్పుకోవాలి.






సులభంగా ఉందికదా మీరు చేయాల్సిందల్లా, మీ స్థానిక హోల్ సేల్ మార్కెట్ కి వెళ్ళి అందమైన ఫ్యాబ్రిక్, కాంబినేషన్ కోసం వెతకాలి, ఆ సమయంలో మీ ఇంటీరియర్స్ ని మనసులో ఉంచుకోవాలి. మీరు కొన్న తర్వాత, ఇంటికి వచ్చి, కూర్చొని మీ డ్రాయింగ్ రూం గురించి మళ్ళీ అలోచించటం మొదలుపెట్టాలి. మీ ఇంటికి ఉషా జానోమ్ ఏజడ్ మెషిన్ ని తెచ్చుకోండి, మీ ఇంటిని అందంగా మార్చుకోండి.

